# కరెంట్ మీటర్

మెజేస్.. ఓకేనా?

1 దక్షిణ అమెరికా దేశం వెనెజులా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో వరుసగా రెండోసారి ఎవరు గెలుపొంది వార్తల్లో నిలిచారు?

2 అమెరికాలోని ఎల్లోస్టోన్ నేషనల్ పార్క్ వేడినీటి బుగ్గలకు ప్రసిద్ధి. ఇటీవల ఆ పార్క్‌లో భూమి లోపల నీరు వేడెక్కి ఆవిరిగా మారి, తీవ్రమైన ఒత్తిడితో భారీ పేలుడు రూపంలో వెలుపలికి వచ్చింది. ఈ ప్రక్రియను ఏమని పిలుస్తారు?

3 తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం స్ఫూర్తితో దర్శకుడు సంపత్ నంది, నిర్మాత దాసరి రాజేందర్ రెడ్డి తెరకెక్కించిన సినిమా పేరేంటి?

4 ప్రైవేటు ఉద్యోగాల్లో కంపెనీలు మారడం సహజం. అలాంటిది బ్రెజిల్ దేశానికి చెందిన ఓ శతాధిక వృద్ధుడు మాత్రం 84 ఏండ్లు ఒకే కంపెనీలో పనిచేశాడు. ఆ మేరకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు కూడా సంపాదించుకున్నాడు. ఆయన ఎవరు?

5 కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై భారత్ విజయం సాధించి 25 ఏండ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ గ్రామం భారత సైన్యానికి అత్యధికంగా 20వేల మందిని పంపించిన వార్త మీడియాలో మార్మోగింది. ఆ గ్రామం ఏది?

6 ఐక్యరాజ్యసమితి విద్య వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ– యునెస్కో 46వ సమావేశంలో భారతదేశానికి చెందిన చారిత్రక కట్టడాలకు ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో తాజాగా చోటు కల్పించింది. భారతదేశపు పిరమిడ్లుగా పిలిచే ఆ కట్టడాలు ఏవి?

7 పశ్చిమ కనుమల నేపథ్యంలో ఆహ్లాదంగా ఉండే కేరళ రాష్ర్టాన్ని వరదలు వణికించాయి. దీంతో కొండచరియలు విరిగిపడ్డాయి. భారీగా ఆస్తి ప్రాణ నష్టమూ జరిగింది. ముఖ్యంగా ఏ జిల్లా ప్రకృతి ప్రకోపానికి గురైంది?

8 భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి క్రీడాకారిణిగా ఓ షూటర్ రికార్డు సాధించింది. ఆమె ఎవరు?

9 టెస్ట్ క్రికెట్‌లో 12వేల పరుగుల మైలురాయిని దాటిన ఏడో ఆటగాడిగా రికార్డు సాధించిన ఇంగ్లండ్ క్రికెటర్ ఎవరు?

10 జూలై 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆమె వరుసగా ఏడో బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి మంత్రిగా రికార్డు నెలకొల్పారు. అయితే, ఇంతకుముందు వరుసగా ఆరు బడ్జెట్లను ఎవరు ప్రవేశపెట్టారు?




## జవాబులు

1. నికోలస్ మదురో
2. హైడ్రోథర్మల్ పేలుడు
3. సింబా
4. వాల్టర్ ఆర్థ్‌మాన్ (100 ఏండ్లు)
5. గాజీపుర్ జిల్లాకు చెందిన గహ్‌మర్
6. అస్సాంలోని చరాయిదేవ్ మొయిడమ్‌లు
7. వయనాడ్ జిల్లా
8. మనూ భాకర్ (రెండు కాంస్యాలు– ఒకటి మహిళ ఈవెంట్‌లో, రెండోది మిక్స్‌డ్ ఈవెంట్‌లో)
9. జో రూట్
10. మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్